తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

23 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 325

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం

### అత్యాచార బాలిక గర్భ విచ్ఛిత్తికి అనుమతి

తరంగాలు-న్యూఢిల్లీ,

అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు వెలువరించింది. మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల -మిగతా 2 లో



## నేడు నగరంలో వైన్ షాపులు మూసివేత

తరంగాలు-హైదరాబాద్,

ముందు బాబులకు బ్యాడ్ న్యూస్. హనుమాన్ జయంతి సందర్భంగా నేడు నగరంలో వైన్ షాపులు మూసివేయనున్నారు. 23 ఉదయం 6:00 నుంచి 24 ఉదయం 6:00 వరకు మద్యం షాపులు మూసివేయనున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం శోభాయాత్రను వైభవంగా నిర్వహించనున్నారు. ఈఊ శోభాయాత్ర గౌలిగూడలోని రాంమందిర్ నుంచి సికింద్రాబాద్ తాడ్ బంద్ హనుమాన్ ఆలయం వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో రేపు హైదరాబాద్ లోని బార్లు, మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పోలీసులు ఇప్పటికే పరిశీలించారు. ఈ యాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యాత్ర కొనసాగే అన్ని ప్రాంతాల్లోను భారీగా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. -మిగతా 2 లో



## కవితకు బిగ్‌షాక్..

### బెయిల్ పిటిషన్స్ పై విచారణ వాయిదా..!

హైదరాబాద్,

లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ పాలసీ ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. ఇరువురి వాదలను విన్న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రేపటికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, సీబీఐ కేసులో కూడా కవితకు తీవ్ర నిరాశ ఎదురైంది. లిక్కర్ పాలసీ కేసులో భాగంగా ఈడీ అరెస్ట్ లో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ విచారణలో భాగంగా కవిత తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. -మిగతా 2 లో

# కెసిఆర్,మోడీ ని బొంద పెట్టాలి

- ఆదిలాబాద్, నిజామాబాద్ పరిశ్రమలను పునరుద్దరిస్తాం
- చక్కెర కర్మాగారాలను తెరిపించి రైతులను ఆదుకుంటాం
- బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు
- దేవుడిపేరుతో మోసం చేస్తున్న బిజెపి
- ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-ఆదిలాబాద్/నిజామాబాద్,

సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. 'నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు -మిగతా 2 లో

## బిజెపి ఏ పార్టీని బతకనివ్వడం లేదు

### అన్ని పార్టీలను మింగే ప్రయత్నం చేస్తోంది
### కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే మనుగడ
### సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



తరంగాలు-మంగళగిరి,

బిజెపి దేశంలో ఉన్న ఏ పార్టీని కూడా ప్రశాంతంగా ఉండనివ్వదని చీలికలు పేలికలు చేస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. మహారాష్ట్ర లో శివసేనతో స్నేహం చేసి ఆ తర్వాత -మిగతా 2 లో



## కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

### ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర
### బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు

తరంగాలు-కరీంనగర్,

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాపం.. కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. 'రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం' అని నిప్పులు చెరిగారు. తనను ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, -మిగతా 2 లో





## బిజెపికి తొలి విజయం

### సూరత్‌లో కాంగ్రెస్ నామినేషన్ తిరస్కరణ
### ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న ముకేశ్ దలాల్

అహ్మదాబాద్

సార్వత్రిక ఎన్నికల్లో అధికార భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాతా తెరిచింది. గుజరాత్ లోని సూరత్ (స్థానం నుంచి ఆ పార్టీ అభ్యర్థి ముకేశ్ దలాల్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ నియోజకవర్గం నుంచి పోటీకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురవడం, పోటీలో ఇంకెవరూ లేకపోవడంతో దలాల్ విజయానికి మార్గం సుగమమైంది. సూరత్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నీలేశ్ కుంభనీ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి ఆదివారం తిరస్కరించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన నేతల -మిగతా 2 లో

## రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్



తరంగాలు-సంగారెడ్డి,

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ. 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటిలే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం అవుతాయని హరీష్ రావు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో హరీష్ రావు సమావేశం నిర్వహించారు. రైతురుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు 2,500 రూపాయల సహాయం, కళ్యాణలక్ష్మి కి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు కాంగ్రెస్ ని ఓడించాలన్నారు హరీష్ రావు. రేవంత్ రెడ్డి అంటే మాటల కోతలు..కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలని విమర్శించారు. నాలుగున్నర నెలల్లోనే సీఎం ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని -మిగతా 2 లో

# కెసిఆర్,మోడీని బొంద పెట్టాలి

(మొదటి తరువాయి)

బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి'అని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వీలైతే సెప్టెంబరు 17లోపు చక్కెర కర్మాగారాలను తెరిపించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల సమయంలో కవిత ఎంపీగా ఎన్నికకాక ముందు వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి చేయలేదని అన్నారు. అందుకే చైతన్యవంతం గల నిజామాబాద్ రైతులు కవితను, ఆమె జెండాను 100 మీటర్ల లోతులో పాతిపెట్టి.. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా భయపడే పరిస్థితికి తెచ్చారని అన్నారు. వెనకటికి ఎవడో తాతకు దగ్గు నేర్పినట్లుగా రైతులను మభ్యపెట్టేటట్లుగా స్పైసెస్ బోర్డును పసుపు బోర్డుగా నమ్మబలుకుతున్నారని అన్నారు. నిజామాబాద్ రైతులకు అండగా వారి గళాన్ని పార్లమెంటులో వినిపించడం కోసం జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మరీ జీవన్ రెడ్డిని వ్యవసాయ మంత్రిని చేసే బాధ్యత నాదే అని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని, పసుపు బోర్డును తెచ్చే సత్తా జీవన్ రెడ్డికి ఉందని అన్నారు. అంతకుముందు ఆదిలాబాద్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'త్వరలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తాం. ఇంద్రవెల్లి ప్రాంతంలో స్మృతి వనం నిర్మిస్తాం. కుప్తి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేశాం. తుమ్మడి హట్టి వద్ద ప్రాణహిత నదిపై చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెడతాం

# బిజెపి ఏ పార్టీని బతకనివ్వడం లేదు

(మొదటి తరువాయి)



ఆ పార్టీని చీలికలు చేసిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలో బిజెపికి మిత్రులుగా ఉంటూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని విధానాలకు మద్దతు పలుకుతున్నాయని విమర్శించారు. ఈ పార్టీలతో బిజెపికి ఎప్పటికైనా శత్రుత్వం వస్తుందన్నారు. గెలిస్తే శాసనసభలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తామని, ఓడితే రోడ్డుపై పోరాటం చేస్తామని రాఘవులు అన్నారు. సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రజాతంత్ర శక్తులు బలపరిచిన ఇండియా కూటమి తరపున సిపిఎం అభ్యర్థిగా జన్నా శివశంకరరావు నామినేషన్ సందర్భంగా సోమవారం మంగళగిరి పట్టణంలోని చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గని ప్రసంగించారు. ఈ సభకు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అధ్యక్ష వహించారు. రాఘవులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో బిజెపి దాని మిత్రులను, వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అమరావతి రాజధానిగా కావాలి అంటే మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజరు కుమార్ కు, ఇతర ప్రాంతాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపిలకు రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత తగ్గటం దురదృష్టకరమన్నారు. 2014 సంవత్సరం ముందు గ్యాస్ రేటు రూ.400 ఉంటే అప్పట్లో రూ.25 కాంగ్రెస్ పాలకులు పెంచితే మోడీ, బిజెపి నాయకులు రోడ్లపై వచ్చి నిరసనలు తెలియజేశారన్నారు. నేడు గ్యాస్ రూ.1000కు చేరుకుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు మొత్తంగా అమాంతం పెరిగాయన్నారు. మోడీ ప్రభుత్వం రూ.165 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు పి.మధు మాట్లాడుతూ ఎమ్మర్జెన్సీ కన్నా మోడీ ప్రభుత్వంలో నిర్బంధం పెరిగిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేసి నిరూపణ కాకముందే జైలుకు పంపించిన ఘనత మోడీకి దక్కిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న టిడిపి, వైసిపి పార్టీలు ఎదిరించి మాట్లాడలేని స్థితిలో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మోడీ విధానాలకు మద్దతు తెలియజేస్తూ ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలన్నింటిని బలపరుస్తూ రాష్ట్రంలో అమలు చేయడానికి పూనుకుందని విమర్శించారు. రైతులకు నష్టం కలిగించే విద్యుత్ మీటర్లను పెట్టిందన్నారు. ఎన్నికల బాండ్లు పెద్ద కుంభకోణమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.శామ్యూల్ మాట్లాడుతూ ప్రజలకు అండదండలుగా ఉండే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తాయన్నారు. తాడేపల్లి మండలంలో అనేక సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చేసిన కృషిని మరువలేమన్నారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న జన్నా శివశంకరరావు, పార్లమెంటుకు పోటీ చేస్తున్న జంగాల అజరు కుమార్ ను గెలిపించాలని కోరారు.

# కవితకు బిగ్‌షాక్..

(మొదటి తరువాయి)

విచారణకు సహకరిస్తున్న కవితను అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేదని కోర్టులో కవిత తరపు న్యాయవాది వెల్లడించారు. 'అరుణ్ రామచంద్రన్ పిళ్ళై 10 స్టేట్మెంట్స్ ఇచ్చారు. అరుణ్ రామచంద్రన్ పిళ్ళై ను ఈడీ అరెస్ట్ చెయ్యలేదు. కవితకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవు. అనుమనితురాలిగా కూడా లేని కవితను నిందితురాలిగా మార్చారు. 5,6 గంటలు విచారణకు హాజరైన ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్థులను ట్రీట్ చేసినట్లు చేశారు. మార్చి 15న చట్టవిరుద్ధంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత- కేజ్రీవాల్ లను కలిపి విచారించడంలో ఈడీ విఫలం అయింది. విజయ్ నాయర్ సోషల్ మీడియా హ్యాండ్లర్, ఆయనతో సోషల్ మీడియా అంశం పైనే కవిత భేటీ అయ్యింది. బుచ్చిబాబు నాలుగు స్టేట్మెంట్స్ ఇచ్చాడు. ఈడీ అనుకూలంగా స్టేట్మెంట్ ఇచ్చాక ఆయనకు బెయిల్ వచ్చింది. రాఘవ రెడ్డి బీజేపీ నుంచి పొత్తులో ఉన్న పార్టీ నుంచి పోటీలో ఉన్నాడు. బీజేపీకి ఎలాక్టోరల్ బాండ్లను శరత్ రెడ్డి కొనుగోలు చేసి అందించారు. వీళ్ళు ఇచ్చిన స్టేట్మెంట్స్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశారు. కవిత ఆధారాలు ధ్వంసం చేశారు అంటున్నారు.. కానీ, ఆవిడ వాడిన ఫోన్లన్నీ ఈడీకి ఇచ్చారు' అని కవిత తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనలు వినిపించారు. అయితే ఈడీ తరపున న్యాయవాది జోయబ్ హొస్సేన్ కోర్టులో కవితకు వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. లిక్కర్ కేసులో భాగంగా ఈడీ కవితను ఫోన్లు అడిగిన తర్వాత ఆమె ఫోన్లను ఫార్మాట్ చేశారంటూ కోర్టు ముందు వెల్లడించారు. దీంతో ఇరు వర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు.. విచారణను రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. మంగళవారం మధ్యాహ్న 2 గంటలకు ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా.. సీబీఐ కేసులో కూడా కవితకు మరో షాక్ తగిలింది. లిక్కర్ కేసులో భాగంగా సీబీఐ అరెస్ట్ లో బెయిల్ కోరుతూ ఎమ్మెల్సీ కవిత కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ లో భాగంగా ఇరువురి న్యాయవాదుల వాదనలు విన్న జడ్జి కావేరి బవేజ తీర్పును మే 2వ తేదీకి వాయిదా వేశారు. కవిత తరపున ఢిల్లీ కోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాది.. 'మహిళగా కవిత పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు అర్హురాలు. అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదు. ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారు.

# కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోంది..

**-ఈడీ కోర్టును తప్పుదోవ పట్టిస్తోంది**
**-ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రి అతిషి**




తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ రాజకీయాల్లో ప్రస్తుతం డయాబెటిస్, ఇన్సులిన్ పేర్లు చాలా పాపులారిటీ సంపాదించుకున్నాయి. దీనిపై చాలా రాజకీయాలు జరుగుతున్నాయి. వీటికి సంబంధించి తీహార్ జైలు నిర్వాహకులు, కేంద్ర ప్రభుత్వం, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య తీవ్ర వివాదం నడుస్తోంది. జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధుమేహం ఉందని, అందుకే ఆయనకు ఇన్సులిన్ అవసరమని, అయితే జైలు యంత్రాంగం ఇన్సులిన్ అందించడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. మరోవైపు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను ఎయిమ్స్ వైద్యులతో మాట్లాడేలా చేశారని జైలు యంత్రాంగం చెబుతోంది. కేజ్రీవాల్‌గానీ, ఇన్సులిన్‌గానీ డిమాండ్ చేయలేదు లేదా దాని అవసరం లేదని వైద్యులు సూచించారు. ఇదిలా ఉంటే, మరోసారి ఆమ్ ఆద్మీ పార్టీ తీహార్ జైలు పరిపాలనను, బీజేపీని టార్గెట్ చేసింది. ఢిల్లీ ప్రభుత్వ మంత్రి అతిషి మాట్లాడుతూ.. వైద్యుడు కూడా జైలుకు వెళ్లి కేజ్రీవాల్‌ను తనిఖీ చేయలేదని లేదా కేజ్రీవాల్‌ను మధుమేహ వైద్యుడు సంప్రదించలేదని చెప్పారు. అరవింద్ కేజ్రీవాల్ ఇన్సులిన్ డిమాండ్‌ను బీజేపీ ఈడీ, ఎల్‌జీ తరపున తీహార్ జైలు న్యాయవాది వ్యతిరేకించారని మంత్రి అతిషి విలేకరుల సమావేశంలో తెలిపారు. కోర్టులో డాక్టర్‌తో కేజ్రీవాల్ భేటీని ఇడి, ఎల్‌జి లాయర్లు వ్యతిరేకించారని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్ తన వైద్యుడిని కలవలేరని మంత్రి చెప్పారు. కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరం లేదని కూడా లాయర్లు చెప్పారు. ఎయిమ్స్ వైద్యులే అత్యుత్తమ వైద్యులని, అరవింద్ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరమా లేదా అనేది వారే చెబుతారని ఈడీ, తీహార్ జైలు న్యాయవాది కోర్టులో వాదించారని అతిషి చెప్పారు. ఇంకా, ఎయిమ్స్ వైద్యుడిని సంప్రదించాలని తీహార్ జైలు కోర్టులో కోరిందని, అయితే కేజ్రీవాల్ ఎయిమ్స్ వైద్యులను సంప్రదించలేదని మంత్రి అతిషి అన్నారు. మంత్రి ఒక నివేదికను చూపిస్తూ డైట్ చార్ట్ ఆధారంగా, అరవింద్ కేజ్రీవాల్ ఇన్సులిన్ వ్యతిరేకించబడింది. ఎయిమ్స్ నుంచి ఈడీ స్టాండర్డ్ డైట్ చార్ట్‌ను తీసుకొచ్చిన డైటీషియన్ ఎంబీబీఎస్ డాక్టర్ కాదని ఆమె అన్నారు. ఈడీ కోర్టును తప్పుదోవ పట్టిస్తోందని మంత్రి అన్నారు. ఇది ప్రభుత్వంపై, కేజ్రీవాల్‌పై జరుగుతున్న కుట్ర. అరవింద్ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ రాకుండా కుట్ర పన్నారని అన్నారు. ఆదివారం తెల్లవారుజామున, తీహార్ జైలు వెలుపల కార్మికులు, మద్దతుదారులతో పాటు సాధారణ ప్రజలు గుమిగూడారు. ఈ సందర్భంగా మంత్రి అతిషి మాట్లాడుతూ.. కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అవసరమని, ఇన్సులిన్ డోస్ ఇచ్చేందుకు తాము వచ్చామని చెప్పారు. కాగా మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన సమన్లను సవాలు చేస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

# కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

(మొదటి తరువాయి)

నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ మోసం జరుగుతోందని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామన్న కేసీఆర్, కేటీఆర్ మాటలు గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వడ్లన్నీ ప్రభుత్వమే కొనాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేలాది క్వింటాళ్ల వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ స్కూల్లోనే ట్రైనింగ్ తీసుకుని వచ్చినట్టున్నారని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించి ఓట్లు దండుకుని, రుణమాఫీ హామీని ఎగ్గొట్టాలన్నది ఆ పార్టీ ఎత్తుగడ అని ఆరోపించారు. మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ.. రాష్ట్రంలో ప్రస్తుతం మద్దతు ధర కన్నా రూ.500తక్కువకు రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారని చెప్పారు

# సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం

(మొదటి తరువాయి)



గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది. ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. 'ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించడం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఆ నివేదికలో పేర్కొంది. దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.

# రుణమాఫీ చేయకుంటే

## రాజీనామా చేస్తారా

(మొదటి తరువాయి)

విమర్శించారు హరీష్ రావు. 2014, 2019 రెండు సార్లు దేశంలో కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కలేదని... మీ పాలన వద్దని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మెడలో పేగులేసుకుంటా,మానవ బాంబునై పేలుతా, డ్రాయర్ ఊడగొడుతా అంటూ సీఎం పదవికి అర్థం లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు హరీష్.

# నేడు నగరంలో వైన్

## షాపులు మూసివేత

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో 23వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు వైన్స్, బార్ షాప్స్ మూసివేస్తున్నట్లు సీపీ అవినాష్ మొహంతి వెల్లడించారు. శోభాయాత్ర నేపథ్యంలో నగరంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మద్యం షాపులను బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా సరే నిబంధనలను అతిక్రమించి మద్యం దుకాణాలు తెరిచి అమ్మకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిజెపికి తొలి విజయం

(మొదటి తరువాయి)

సంతకాల్లో అవకతవకలు జరిగినట్లు తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌వో వెల్లడించారు. ఆయనకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ నుంచి వేసిన మరో నామినేషన్ కూడా చెల్లనిదిగా ప్రకటించారు. మరోవైపు, ఇదే స్థానం నుంచి పోటీకి దిగిన మిగతా 8 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన సోమవారం వీరంతా పోటీ నుంచి వైదొలిగారు. వీరిలో స్వతంత్రులతో పాటు బీఎస్పీ అభ్యర్థి కూడా ఉండటం గమనార్హం.ఇక, పోటీలో ముకేశ్ దలాల్ ఒక్కరే మిగలడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఆయన విజయంపై ఈసీ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని గుజరాత్ భాజపా అధ్యక్షుడు సీఆర్ పాటిల్ సోషల్ మీడియాలో వెల్లడిస్తూ దలాల్‌కు అభినందనలు తెలియజేశారు. 'ప్రధాని నరేంద్ర మోదీకి సూరత్ తొలి కమలాన్ని అందించింది' అని రాసుకొచ్చారు. అటు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ కూడా దీనిపై పోస్ట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో భాజపా చారిత్రక విజయానికి నాంది పడిందని.. ప్రధాని మోదీ నాయకత్వంలో గుజరాత్ సహా దేశవ్యాప్తంగా 400 స్థానాలతో కమలం జయభేరి మోగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు మూడో విడతలో భాగంగా మే 7వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పుడు సూరత్‌లో ముకేశ్ దలాల్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తే.. ఈ స్థానానికి పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు.

# బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిలు గుడ్ల దేవేందర్,జగన్మోహన్ రెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/కన్నాయిగూడెం**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా అధ్యక్షతన కన్నాయిగూడెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఎన్నికల మండల ఇన్చార్జిలు గుడ్ల దేవేందర్,జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల నాయకులు గుడ్ల దేవేందర్,జగన్మోహన్ రెడ్డిలకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ నామ కరంచందు గాంధీ మాట్లాడుతూ గత శాశనసభ ఎన్నికలలో సీతక్క గెలుపుకోసం ఎంత ఉత్సాహంతో పని చేశారో... అదే ఉత్సాహంతో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ఎలాంటి కల్మషం లేకుండా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు.మండల పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా మాట్లాడుతూ ఇతర పార్టీల నుండి కాంగ్రేస్ పార్టీలోకి వచ్చే వారిని గౌరవంగా పార్టీలోకి ఆహ్వానిస్తామని,కొత్త పాత అనే తారతమ్యం లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు మనమందరం కృషి చేయాలన్నారు.మండల ఇంచార్జి జాడి రాంబాబు మాట్లాడుతూ మండలంలో కాంగ్రేస్ పార్టీ గెలుపు కోసం ప్రాణాలు పెట్టి గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఎటువంటి ఒడిదుడుకులు వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జి లు గుడ్ల దేవేందర్,జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మా మీద నమ్మకంతో అతి మారుముల ప్రాంతమైన ఏజెన్సీ కన్నాయిగూడెం మండలానికి మమ్మల్ని ఇంచార్జిగా నియమించిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేశారు .మాకు బాధ్యతలు ఇచ్చారు కానీ కార్యకర్తల మీద అజమాయిషీ చెలాయించడం కోసం రాలేదు. మీ అందరి సహకారంతో బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించడం తో పాటు దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం అని అన్నారు.అతి చిన్న మండలమైనటువంటి కన్నాయిగూడెం మండలంలో గత శాశనసభకు ఎన్నికలలో సీతక్క భారీ మెజారిటీ 1200 ఇచ్చారు. మళ్ళీ అదే విధంగా ఈసారి రెండు వెలకు పైగా ఓట్ల మెజారిటీ ఇచ్చేలా ప్రతి ఒక్క కార్యకర్త పని చెయ్యాలని సూచించారు. పార్టీలు అన్నప్పుడు నాయకుల మధ్యలో ఎన్నో ఒడిదోడుకులు ఉంటాయి కాంగ్రేస్ పార్టీ అంటేనే కన్నతల్లి లాంటిది మనం అందరం ఒక్క కుటుంబం అని , ఎలాంటి మనస్పర్థలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో బీజేపీ రోడ్ షో

**-ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావుకు అపూర్వ స్పందన, స్వాగతం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని వైరా అసెంబ్లీ సెగ్మెంట్ ఏన్కూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సోమవారం నాడు నిర్వహించిన ప్రచార రోడ్ షోకు అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా నేతలు, కార్యకర్తల నినాదాలతో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కాన్వాయికి స్వాగతం పలికారు. మండే ఎండను లెక్క చేయకుండా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇన్చార్జ్ రుక్మారావు పర్యవేక్షణలో వందలాది కార్యకర్తల ఈ రోడ్ షో లో పాల్గొన్నారు. ఏన్కూర్ సెంటర్లో కార్యకర్తలను ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ- దేశంలో రాబోయే తరాలు సురక్షితంగా ఉండాలంటే, యువతకు ఉద్యోగాలు దొరకాలంటే, చదువు-వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలంటే కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి జరగాలంటే ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు వచ్చే మే 13 వ తారీకున జరిగే ఎన్నికలలో తనకు ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తానని, తనకు ఓటేస్తే మోడీ జీకి ఓటేసినట్లేనని, తాను గెలిస్తే మోడీ గెలిచినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నల్లబోతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరు నాగేశ్వర రావు, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి నరుకుల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి నున్న మిశ్రా, నబీ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బీఆర్ఎస్ కు షాక్..

**- కెసిఆర్ పర్యటనకు ముందే పలువురిరాజీనామా.!**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరోసారి షాక్ తగిలింది. ఈనెల 24వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ రోడ్ షో మిర్యాలగూడ నుంచి ప్రారంభించనున్నారు. రోడ్ షో ప్రారంభానికి ముందే పలువురు నేతలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేత మాజీ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పెద్ది శ్రీనివాస్ గౌడ్, మదర్ బాబా తో పలువురు నేతలు బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని సమాచారం. వీరితోపాటు మరికొంతమంది కూడా టిఆర్ఎస్ కు రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా పని చేసిన సినియర్ నాయకులు వంగాల నిరంజన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ఆయనతో పాటు మాజీ నీటి సంఘం చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు వీరు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరానునారని సమాచారం

# లింగం బాబును పరామర్శించిన దోరేపల్లి శ్వేత

**- ఆర్థిక సాయం అందజేత**



**తరంగాలు //ఖమ్మం, టౌన్ //**

ఖమ్మం నగరంలోని కొత్తగూడెంకి చెందిన మార్కెట్ హమాలీ లింగం బాబును సోమవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు కాశబోయిన అనంత రాములు, పిట్టల నాగేశ్వరరావు, తదితరులున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యక్రమాల్లో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ మాజీ ఛైర్మన్, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి వారి వెంట జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, దామరచర్ల జడ్పీటిసి అంగోతు లలిత హాతీరాం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, జిల్లా రైతు సంఘం మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎంపిటిసి సోము సైదిరెడ్డి, బాల సత్యనారయణ, గుగులోతు వీరబాబు, సక్రు నాయక్, చాప్లీ, లలిత తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నుండి బీజేపీ లోకి చేరికలు

**-బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన...**

**-బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్...**




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

బిజెపి వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షంలో ఇల్లంద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆరూరి రమేష్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో అడుప రాజు, మూల రాము, సట్ల రాజు, సట్ల అనిల్, గడ్డం కుమార్, గడ్డల మహేష్, గడ్డం శ్రీనివాస్, కంచె రాజు మరియు వరంగంటి నాగరాజు తదితరులు ఉన్నారు.

# భహిరంగ సభను విజయవంతం చేయాలి...

**- సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు రేవూరి, కడియం, నాయిని, కేఆర్ నాగరాజు...**





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

ఈ నెల 24న కాజీపేట మండలం మడికొండ ఈనాడు కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభా స్థలాన్ని పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల ప్రచార ప్రారంభ సభలో పాల్గొన్న

## -మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
నాగార్జున సాగర్ నియోజకవర్గంలో నిర్వహించిన నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచార ప్రారంభ సభలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి గత నలభై ఏళ్లుగా ఈ రాష్ట్రానికి మన జిల్లాకి ఎన్నో సేవలు చేసారు.. ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేసారు.. వారి తనయులు కుందూరు రఘువీర్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించి వారికి మనం బహుమతి గా ఇవ్వాలని కోరారు... మన నల్గొండ పార్లమెంట్ స్థానంలో మనం గెలిపించే మెజారిటీతో డిల్లి అధిష్టానం మన నల్గొండ వైపు చూసేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని కోరారు..

# ప్రచార రథాలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ పట్టణం, రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయం నుండి నల్గొండ నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఎన్నికల ప్రచార రథాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటిసి అంగోతు లలిత హాతీరాం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీ నాయక్, జిల్లా కొ ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, తెలంగాణ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏం.డి షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బచ్చు సాయన్న, సైదా నాయక్, చీన్యా నాయక్, కొండల్, రాజ్ కుమార్, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తరంగాలు /సంగెం
గ్రామీణాభివృద్ధి సంస్థ- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ. చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీ బాయి గ్రామ సంఘం ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రం ప్రారంభించిన తసీల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీఓ రవీందర్....



సంగెం మండలంలోని చింతలపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని , తేమ లేకుండా క్లీన్ చేసిన ధాన్యాన్ని మాత్రమే కాంట వేయాలని తసీల్దార్ రాజ్ కుమార్ తెలిపారు, ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ వడ్లు కొనుగోలు చేయుటకు కమీటీ సభ్యులు సిద్ధగా ఉండాలని తెలిపారు, సెంటర్లో ప్యాడి క్లినర్ , అప్ డేటెడ్ వేయింగ్ మిషన్ , సరిపడ టార్పాలిన్స్, వడదెబ్బ తగలకుండా టెంటు సరిపడ తాగునీరు మరియు ఓఆర్ యస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తేమ శాతం 17%, తాలు 1%, మట్టి పెల్లలు రాళ్లు,1%,చెడిపోయిన మొలకెత్తిన మరియు పురుగులు తిన్న ధాన్యం 5%, పూర్తిగా తయారు కాని ధాన్యం ముడుచుకుపోయిన మిశ్రమం 3% తక్కువ రకముల మిశ్రమం చెత్త తాలు పళ్ళు రాళ్లు పిల్లలు లేకుండా తీసుకురాగలరు. 6% ఈ కార్యక్రమంలో తసీల్దార్ రాజ్ కుమార్,ఎంపీడీఓ రవీందర్, ఎపియం కిషన్,కార్యదర్శి రాజ్ కుమార్ సిసి సురేశ్,శత్రజ్ఞడు కమీటీ సభ్యులు శ్రీమతి,కవిత,రాధిక,మంజుల,లక్ష్మీ, ప్రవీణలత మరియు విజయ రైతులు ఇండ్ల రవి, పాపయ్య ,యాకయ్య హమాలి శ్రీను, భద్రయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ సాయి అలేఖ్య ను అభినందించిన కలెక్టర్ గౌతమ్




తరంగాలు //బోనకల్//
అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం,గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్,శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ,సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ- చత్తీస్గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి పర్యటన





భద్రాద్రి//తరంగాలు ప్రతినిధి
కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన డీజిపి రవి గుప్తా ఐపిఎస్లి రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి : డీజిపి రవి గుప్తా ఐపిఎస్ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా ఐపీఎస్ గారు హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం,పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు. డీజిపి గారితో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్,గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్, సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి,%జవాఖీ% సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్,ఎస్ఐబి ఐజీపి సుమతి ఐపిఎస్ లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డిజిపి గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్ పోస్ట వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు,మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం డిజిపి గారితో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,ములుగు ఎస్పీ డా. శబరీష్ ఐపిఎస్,భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే ఐపిఎస్,ఎస్ఐబి ఎస్పీ రాజేష్,ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, అధికారులు ఆర్.కె పాండా,ఎం.కె మీనా,మోహన్,రితేష్ కుమార్ మరియు డీఎస్పీలు,సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# పలు వార్డులలో పర్యటించిన ం మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



తరంగాలు- ప్రతినిధి
వనపర్తి
వనపర్తి జిల్లా కేంద్రంలోని 2,14,27 వార్డులలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ సోమవారం ఉదయం పర్యటించి వార్డుల్లో సిసి రోడ్, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యల గురించి వార్డు కౌన్సిలర్ లను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మురుగు కాలువలను, వార్డు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ తో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, 27 వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, నాయకులు శివ గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో 38మందితో కాంగ్రెస్ జాబితా

తరంగాలు ప్రతినిధి
న్యూఢిల్లీ
ఏపీ ఎన్నికలకు 38 మంది అభ్యర్థుల మరో జాబితాను కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఇప్పటికే ప్రకటించిన కొన్ని స్థానాల్లో అభ్యర్థులను మార్చారు. ఈక్రమంలో మైనార్టీలకు కాంగ్రెస్ పెద్దపీట వేసింది. పలు స్థానాల్లో వారికి అధిక సీట్లు కేటాయించారు. శ్రీకాకుళం - అంబటి కృష్ణారావు, బొబ్బిలి- మరిపి విద్యాసాగర్ గజపతినగరం-దోలా శ్రీనివాస్, నెల్లిమర్ల - ఎస్.రమేశ్కుమార్, విశాఖపట్నం ఉత్తరం -లక్కరాజు రామారావు, చోడవరం - జగత్ శ్రీనివాస్, యలమంచిలి - టి.నర్సింగ్ రావు, పి.గన్నవరం (ఎస్సీ) - కె.చిట్టిబాబు, ఆచంట - నెక్కంటి వెంకట సత్యనారాయణ, విజయవాడ (ఈస్ట్) - సుంకర పద్మశ్రీ, జగ్గయ్యపేట - కర్నాటి అప్పారావు, తాడికొండ (ఎస్సీ) - మంచాల సుశీల్ రాజా, రేపల్లె - మోపిదేవి శ్రీనివాసరావు,తెనాలి - ఎస్కే బషీద్, గుంటూరు వెస్ట్ - డాక్టర్. రాచకొండ జాన్ బాబు, చీరాల - ఆమంచి కృష్ణమోహన్, ఒంగోలు - తుర్లపాక నాగలక్ష్మి, కనిగిరి - దేవరపల్లి సుబ్బారెడ్డి,కావలి - పొదలకూరి కల్యాణ్, కోవూరు - నారపరెడ్డి కిరణ్కుమార్రెడ్డి, సర్వేపల్లి - పి.వి. శ్రీకాంత్రెడ్డి, గూడురు (ఎస్సీ) డాక్టర్. యు రామకృష్ణారావు సూళ్లురుపేట(ఎస్సీ- చందనమూడి శివ,వెంకటగిరి - పి.శ్రీనివాసులు, కడప- తుమ్మన్ కల్యాల్ అస్జల్ అలీఖాన్, పులివెందుల- మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు - బ్రహ్మానందరెడ్డి పాముల ప్రొద్దుటూరు - షేక్ పూల మహ్మద్ నజీర్, మైదుకూరు- గుండ్లకుంట శ్రీరాములు, ఆళ్లగడ్డ- బారగొడ్ల హుస్సేన్, శ్రీశైలం- అసర్ సయ్యద్ ఇస్మాయిల్, బనగానపల్లె - గూటం పుల్లయ్య, డోన్ - గారపాటి మధులెట్టి స్వామి, ఆదోనీ - గొల్ల రమేశ్, ఆలూరు - నవీన్ కిషోర్ ఆరకట్ల, కల్యాణ్దుర్గం- పి. రాంభూపాల్ రెడ్డి, హిందూపురం - మహ్మద్ హుస్సేన్ ఇనయతుల్లా (వి నాగరాజు స్థానంలో), ధర్మవరం- రంగాన అశ్వర్థ నారాయణలకు కేటాయించారు.

# అమెరికాలో హుజూరాబాద్ విద్యార్థి మృతి



తరంగాలు-హుజూరాబాద్,
అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో హుజూరాబాద్కు చెందిన ముక్క నివేష్ (20) మృతి చెందాడు. మృతుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణ మూర్తి మనువడు. డాక్టర్ నవీన్, స్వాతిల కుమారుడు. ముక్క నివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చేయడానికి అరిజోనా రాష్ట్రంలోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీలో జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చేస్తున్నాడు. ఈరోజు కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా.. వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్తో పాటుగా తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్, స్వాతిలు తెలిపారు. నివేశ్ మృతితో అతని కుటుంబాన్ని విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే.. ఎవరు ఆందోళన పడొద్దు

### -కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




**తరంగాలు-డార్జిలింగ్**

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు భారత్‌తో కలిసి జీవించాలని డిమాండ్ చేస్తారని అన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దు.. పీఓకే మాదే, అలాగే ఉంటుందన్నారు. భారతదేశం యొక్క బలం పెరుగుతోంది.. భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా డెవలప్మెంట్ అవుతుందన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది.. ఇప్పుడు పీఓకేలోని మన సోదరులు, సోదరీమణులు స్వయంగా మనతో కలిసి రావాలని డిమాండ్ చేస్తున్నారని రాజ్ నాత్ సింగ్ వెల్లడించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి రాజ్ సింగ్ సింగ్ ప్రసంగిస్తూ.. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు చాలా వరకు క్షీణించాయన్నారు. మీరు ఏదైనా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, మొదట అక్కడ శాంతిభద్రతలు, పరిస్థితిని అదుపులోకి తీసుకు రావాలన్నారు. అలాగే, సందేశ్‌ఖాలీలో జరిగిన సంఘటనలను చూస్తుంటే.. బెంగాల్ లో మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం భద్రత కల్పించడం లేదు అనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇక, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సియాచిన్‌కు బయల్దేరి అక్కడి ప్రాంతంలో మోహరించిన సాయుధ బలగాలతో మాట్లాడనున్నారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో మొత్తం ఏడు దశల్లో ఓటింగ్ జరుగుతుంది. డార్జిలింగ్‌లో ఏప్రిల్ 26వ తేదీన రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది

# బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు

.



**తరంగాలు-హైదరాబాద్**

హైదరాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదైంది. ప్రచారంలో ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించారంటూ 'ఫస్ట్ లాన్సర్' సంస్థకు చెందిన ఇమ్రాన్ షేక్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బేగంబజార్ పోలీసులు తెలిపారు. 'ఈనెల 17న సిద్ధి అంబర్ బజార్ వద్ద మాధవీలత ఓ మసీదుపై బాణం ఎక్కుపెట్టి వదులుతున్నట్లు అభినయించారు. ఇది ముస్లింల మనోభావాలను దెబ్బతీయడమే'నని ఇమ్రాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

# బిజెపి అభ్యర్థి గెలిస్తే అవినీతి,భూకబ్జాలు రాజ్యమేలుతాయి

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య...










**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అవినీతి, అక్రమాల చరిత్ర తెలిసిన వర్ధన్నపేట ప్రజలు ఎమ్మెల్యేగా తిరస్కరించారని అలాంటి వ్యక్తిని ఎంపీ గా గెలిపిస్తే వరంగల్ లో అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు రాజ్యమేలుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు.సోమవారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా తోలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్య లతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య కి సమర్పించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరే విధంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గడిచిన 10ఏళ్లలో బీజేపీ చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను సైతం అమలు చెయకుండా రాష్ట్రానికి మొండి చేయు చూపిన బీజేపీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో ప్రజలు, మేధావులు, యువత ఆలోచించాలని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తరంగాలు వార్త కథనానికి స్పందన

**- బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన తహసిల్దార్..**
**- రూ.11వేలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు...**

కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు...






**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం:-**

మండల పరిధిలోని ఎదిర గ్రామ పంచాయతీ యాకన్న గూడెం గ్రామం లో ఆదివారం రోజు జరిగిన విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయిన వార్త తరంగాలు దినపత్రికలో ప్రచురితమైంది. కుటుంబాన్ని మండల తహసిల్దార్ తరంగాలు వార్త కి స్పందించిన తహసిల్దార్ వారి బృందంతో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి , బాధిత కుటుంబానికి అత్యవసర సరుకులు నిమిత్తం బియ్యం ,పప్పు ,కూరగాయలు మంచి నూనెను బాధితురాలు గోగులపాటి రాణి కు అందించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి తక్షణ ఖర్చులకోసం 11వేల రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.బాధితురాలు నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేసిన వారితో పాటు వార్త కదన్నాన్ని ప్రచురించిన తరంగాలు దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం.



# తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు

### ఇసి అనుమతితో అధికారుల కసరత్తు



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన ప్రక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ ప్రక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ మొదలైంది.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హామీ



**తరంగాలు-పెద్దపల్లి,**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంస్థలు, ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు వంశీ. గూడెం సత్యనారాయణ ఆలయ సాక్షిగా మండలాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు వంశీకృష్ణ. దండేపల్లి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సలహాలు తీసుకుని సేవకుడు లా పని చేస్తానన్నారు. గడిచిన పదేళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని.. కాంగ్రెస్ హయాంలోనే రేషన్ కార్డులు ఇచ్చినట్లుగా గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలన లో అక్రమ కేసులు, భూ దందా,ఇసుక దందా లకు పాల్పడ్డారని..ఇవ్వన్ని ప్రజలు గమనించాలని కోరారు. సేవ చేసే వారికే ఓటు వేసి గెలిపించాలన్నారు వంశీ.

# ఏప్రిల్ 25 న బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ నామినేషన్

**-నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి.**
**-పార్లమెంట్ నియోజకవర్గాల నుండి పెద్దఎత్తున కషాయదళం తరలి రావాలని పిలుపు.**




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని హంటర్ రోడ్డులో గల బిజెపి పార్లమెంటరీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధన్నపేట ముఖ్య కార్యకర్తల సమావేశంలో వరంగల్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25 తేదిన నామినేషన్ వేస్తున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గాల నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు .హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుండి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి పాల్గొంటారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులకు మన కార్యకర్తలు సహకరించాలి. మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలి.ఇంటింటా బిజెపి అనే ఎజెండా తో బూత్ స్థాయి ప్రచారం చేసి బిజెపి గెలుపు కోసం కృషి చేయాలి.కాంగ్రెస్ 100 రోజుల పాలనలో... పాలన చేత కాక చేతులు ఎత్తేసింది.. బిజెపి కి ఓటు వేద్దామని ఓటర్లు ఎప్పుడో డిసైడ్ అయ్యారు.మోడీ పాలననే దేశ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో జనం నుండి విశేష స్పందన లభిస్తోంది. వరంగల్ పార్లమెంట్ స్థానం మనం గెలువబోతున్నాం.ఈ 20 రోజులు బూత్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి నా గెలుపుకై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండెటి శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, వర్ధన్నపేట అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ రావు, జెడ్పి వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పిటిసి సునీత, ప్యాక్స్ చైర్మన్లు జక్కు రమేష్, వనం రెడ్డి, కార్పొరేటర్లు అనిత - రంజిత్, సరోజన, నాయకులు బన్న ప్రభాకర్, మండల, డివిజన్ అధ్యక్షులు, పదాదికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంటలకు నష్టం

**-త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల**



**తరంగాలు-హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. మెదక్, పెద్దపల్లి, వనపర్తి, జగిత్యాల, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్.. తదితర జిల్లాల్లో కూడా అకాల వర్షాలతో పంటనష్టం జరిగింది. ఈ వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు. పంట నష్టంపై రైతులవారీగా వివరాలను సేకరించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు పేరు, పంట పేరు, సర్వే నంబరు, జరిగిన పంట నష్టం, పట్టాదారు పాసుపుస్తకం ఖాతా నంబరు, బ్యాంకు అకౌంట్ నంబరు, ఐఎ?ఫఎ?సీ కోడ్, బ్యాంకు పేరు.. తదితర సమగ్ర వివరాలు సేకరించే పనిలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి క్రాప్ బుకింగ్ యాప్‌లో సాగు వివరాలు నమోదు చేశారు. ఆ వివరాల ఆధారంగా రైతుల వారీగా సర్వే చేస్తున్నారు. వడగళ్లు, గాలి దుమారాలు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలపై రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**-పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ విస్తృత ప్రచారం.**
**-ఆర్ట్స్ కళాశాల మైదానంలో వాకర్స్ తో మమేకం.**
**-గత పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షం సురక్షం.**
**-వరంగల్ అభివృద్ధికి బిజెపిని**





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బిజెపికి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం హన్మకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మైదానంలో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు. దేశాభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని, నరేంద్రమోడీ 10 సంవత్సరాల పాలనలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా, అభివృద్ధి పదంలో పయనిస్తుందని, మరో సారి బిజెపికి ఓటు వేసి నరేంద్రమోడీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమని, ఈసారి వరంగల్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి, మామునూరు విమానాశ్రయం, ఏనుమాముల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ఇక్కడి యువత కు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికీ నరేంద్ర మోడీ కృషితో వరంగల్ నగరంలో స్మార్ట్ సిటీ అమృత్ పథకాలతోపాటు కాజీపేటలో రైల్వే వేగన్ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు



తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరేందర్ రెడ్డి,రావుల కిషన్,జిల్లా పదాదీకారులు అమర్నాథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, రాజశేకర్ రెడ్డి, నరెంట్ట శ్రీనివాస్,విజయ్,వాసుదేవ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సతీష్, మల్లికార్జున్, పద్మజ,గోపిక ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

**-2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ రద్దు**
**-కోల్‌కతా ఐకోర్టు సంచలన తీర్పు**

**తరంగాలు-కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక పక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక



పక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటైంది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఈ ధర్మాసనం.. 2016 నాటి టీచర్ల నియామక పక్రియలో అవకతవకలు జరిగినందున అది చెల్లదని తీర్పు వెలువరించింది. తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి కొత్త నియామక పక్రియ ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను సూచించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో 2016 ఉపాధ్యాయ నియామక పక్రియతో ఉద్యోగాలు పొందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాలుగు వారాల్లోగా తాము అందుకున్న వేతనాలను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. ఆ డబ్బు వసూలు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సూచించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీ ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయితే కోల్‌కత్తా హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం.. మమతా ప్రభుత్వానికి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ మొత్తం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర భర్తీ పక్రియ మళ్లీ తాజాగా నిర్వహించాలని సూచించింది. ఇక ఈ పక్రియ అంతా పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ జరగాలని ఆ ఆదేశాల్లో ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక 2016లో ఎయిడ్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరుల భర్తీకి రాష్ట ప్రభుత్వం స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది.

# పెరిగేది కొండంత...దిగేది గోరంత

**-స్వల్పంగా దిగివచ్చిన పిసిడి ధరలు**



**తరంగాలు-హైదరాబాద్**

బంగారం కొనుగోలుదారులకు గుడ్ న్యూస్.. ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో స్వల్పంగా దిగి వచ్చాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్న పసిడి ధరలకు బ్రేక్ పడింది. దీంతో పసిడి ప్రియులకు కాస్త ఊరట లభించింది. సామాన్య జనాలకు అందకుండా కొండెక్కి కూర్చుకున్న ధరలు దిగి వచ్చాయి. ఏప్రిల్ 22వ తేదీ సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.500 తగ్గగా, 22 క్యారెట్ల తులం బంగారంపై రూ.550 తగ్గింది. ఇక కిలో వెండిపై రూ.1000 తగ్గింది. తాజా తగ్గుదలతో తెలుగు రాష్టాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,690గా ఉంది. విజయవాడలోనూ ఇవే ధరలు ఉన్నాయి. దేశరాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబై, బెంగళూరు, కోల్ కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,790 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,840గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,450 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.74,670గా ఉంది. ఇక, తెలుగు రాష్టాల్లో కిలో వెండి ధర రూ.89,000గా ఉంది. ఇక, ఢిల్లీ, ముంబైలో కిలో వెండి ధర రూ.85,500 ఉండగా.. బెంగళూరులో రూ.86,000, చెన్నైలో రూ.89,000గా ఉంది.

# రేవంత్ రెడ్డికి పాలన అనుభవం శూన్యం

**-మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య**



**తరంగాలు-హైదరాబాద్,**

బీజేపీతోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముప్పు అని కేసీఆర్ అన్నారని, గతంలో తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి బీజేపీ చేసిన యత్నాలను కేసీఆర్ ఉదాహరించారన్నారు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య.ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. ఓ సీనియర్ కాంగ్రెస్ నేత 20 ఎమ్మెల్యేలను తీసుకొస్తా అంటే వారించా అని కేసీఆర్ ఆ రోజు చెప్పారన్నారు. రేవంత్ మాత్రం ప్రతీ సభ లో కేసీఆర్ తన ప్రభుత్వానికి కూలుస్తారన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని, ప్రభుత్వం రాగానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సిగ్గు లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. జానారెడ్డి , జైపాల్ రెడ్డి లు అనుభవజ్ఞులు .వారి గురించి కూడా చులకన చేసి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కి పాలన అనుభవం శూన్యమని, లాగులో తొండలు అని ఎదో భాష మాట్లాడుతున్నారన్నారు పొన్నాల లక్ష్మయ్య. పాలన చేయమంటే పనికి రాని మాటలు చెబుతున్నాడని, దేవుండ్ల మీద ప్రమాణం చేయడం కాదు ,గతం లో చెప్పిన డెడ్ లైన్ల పై నిలబడ్డాడా అని ఆయన ప్రశ్నించారు. పంట నష్టం మీద ఎపుడైనా ఈ సీఎం స్పందించారా అని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం నిజాలు దాస్తోందని, ఆయన గురించి మాట్లాడడమే నాకు సిగ్గు అనిపిస్తుందన్నారు పొన్నాల లక్ష్మయ్య.

# మోడీకి ప్రత్యామ్నాయం లేదు..

**-ఎవరి నోట విన్న ఒక్కటే మాట మోడీ మోడీ**
**-బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**తరంగాలు-హైదరాబాద్,**



లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తన వ్యంగాస్త్రాలతో మాటల దాడికి దిగుతున్నారు. బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. దేశంలో మోడీకి ప్రత్యామ్నాయం లేదని.. ఏ పార్టీ కూడా మోడీకి ప్రత్యామ్నాయం కాదన్నారు. ఏ ఇంట్లో చూసినా.. ఎవరి నోట విన్న ఒక్కటే మాట మోడీ మోడీ అని ఆయన పేర్కొన్నారు. దేశంలో మాఫీయా లేదు.. గుండాయిజం లేదు.. మోడీ వచ్చాక దేశం శాంతియుతంగా ఉందన్నారు. దేశం మోడీ చేతిలో ఉంటేనే భద్రంగా ఉంటుందన్నారు. మోడీ ఒక్కసారి కూడా సెలవు తీసుకోలేదని.. మోడీ ప్రధాని అయినప్పుడే.. కేసీఆర్ కూడా ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. కేసీఆర్ ఒక్కరోజు కూడా ఆఫీస్ కు రాలేదని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ మొత్తం ఫాం హౌజ్‌లోనే ఉన్నాడని.. కేసీఆర్ ఒక విచిత్రమైన జంతువు.. ఎప్పుడు బయటకు వస్తాడో తెలియదని కిషన్ రెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## మరోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడం ఖాయం

**-భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటితో గెలిపించుకుందాం**
**-బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**



తరంగాలు-వనపర్తి

నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చెవులు ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానం లో భరత్ ప్రసాద్ భారీ మెజారిటీ తో గెలవడం ఖాయం అని అన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కావడం కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అబద్దాల ఆరు గ్యారంటీలతో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మెదక్‌లో గెలుపు లక్ష్యంగా హరీష్ ప్రచారం

**-పాగా వేయాలని కాంగ్రెస్ ఎత్తులు**
**-ప్రచారంలో దూసుకుపోతున్న రఘునందన్**



తరంగాలు-మెదక్

మెదక్ లోక్‌సభతో పాటు, జహీరాబాద్ లోక్‌సభ గెలుపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన ఈ రెండు సీట్లను గెలిపంచుకునే లక్ష్యంతో పగలనక, రాత్రనక కష్టపడుతున్నారు. ఈ రెండు స్థానాలు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రచార హోరు పెంచారు. సిద్దిపేట జిల్లా నుంచే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పోలింగ్ రోజు తమ అభ్యర్థికే ఓట్లు పడే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇన్ చార్జిలను నియమించడమే కాకుండా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. యూత్, స్టూడెంట్, సోషల్ మీడియా విభాగాలకు దిశానిర్దేశంచేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 18.12 లక్షల ఓటర్లుండగా వీరిలో అత్యధికంగా బీసీ వర్గాలే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో బీసీ వర్గాలకు చెందిన ఓటర్లు దాదాపు ఆరు లక్షల పై చిలుకు ఉండడంతో అభ్యర్థులందరూ వారిపై ఫోకస్ పెడుతున్నారు. ఇందులో ముదిరాజ్ వర్గానికి అత్యధిక ఓట్లుండడంతో వారి మద్దతు పొందేందుకు అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా ముదిరాజ్ వర్గానికి చెందిన నీలం మధు బరిలో నిలవడంతో ఆ పార్టీ నేతలు దీన్నే ప్రచార అస్త్రంగా మలుచుకుని ప్రజల్లోకి వెళుతున్నారు. అలాగే కాంగ్రెస్ కూడా మెదక్ ఎంపి స్థానంపై ప్రత్యే దృష్టి పెట్టింది. బీఆర్‌ఎస్ కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ కూడా దృష్టి పెట్టింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లను గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. ఈ మూడు సెగ్మెంట్లలో అధికంగా ఓట్లను పొందిన బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజయానికి బాటలు వేయాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సైతం ఈ ఎన్నికల్లో ఎక్కువగా ఓట్లు సాధించడానికి పావులు కదుపుతోంది. ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖతో పాటు ముఖ్య నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీసీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని బీఆర్‌ఎస్ నేతలు ప్రచారాల్లో ప్రస్తావిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓబీసీ బిడ్డను మూడోసారి దేశానికి ప్రధాని చేయాలని బీజేపీ అభ్యర్థిస్తోంది. సిద్దిపేట నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హన్మంతరావుకు బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధిస్తే నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం దక్కుతుందని హామీ ఇస్తున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నీ తానై ప్రచార వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ స్థాయి నేతలను కలుపుకుని రోడ్డు షోలు, మార్నింగ్ వాక్ లు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలతో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

# చెల్లిలికి వాటా ఇవ్వాలి..అప్ప ఇవ్వడం ఏంటి

**-వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**



తరంగాలు-కర్నూల్,

తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్సనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃఎ దగ్గర ఉన్నాయి. సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.

## బిజెపి, కాంగ్రెసులకు ఓటు వేస్తే కష్టాలను కొనితెచ్చుకున్నట్టే

**-ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**



తరంగాలు-కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కొట్లాడుతూ ఎన్నో కష్టాలను ఓరుస్తూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేసుకున్నామని గత నాలుగు నెలలుగా కాంగ్రెస్ రూపంలో ప్రజలకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయని ఇలాంటి పార్టీలకు మన విలువైన ఓటును వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్న వారమవుతామన్నారు. కాబట్టి మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బాలయ్య, రమేశ్ యాదవ, శ్రీనివాస్, బ్రిజేష్, యాదగిరి, సంజీవరెడ్డి, అక్బర్, నసీర్, వెంకటేష్, అజయ్, రమణారెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, శివానంద్, మల్లెష్, నాగన్న, పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి,నరేందర్,అరుణ, మనోహర, పుష్ప, నీలిమ, భాగ్య, రజియా, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు అండగా కెసిఆర్

**-ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలి**
**-అర్.యస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ప్రచారం**

తరంగాలు -వనపర్తి



నాగర్ కర్నూల్ పార్లమెంట్ బారాస అభ్యర్థి అర్. ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్ శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామములో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీదర్ మాట్లాడుతూ హామీలు అమలు పరచనీ కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు.చేపలు పడుతున్న మత్యకారుల దగ్గరకు వెళ్ళి ప్రవీణ్ కుమార్ కు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.మత్యకారుల సంక్షేమం కోసం కె.సి.అర్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెరువులు నింపి చేప పిల్లలను ఇచ్చి వాటిని సంరక్షించి రవాణా చేయడానికి వాహనాలు సమకూర్చి వారి అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు ఉపాధి కూలీలతో మాట్లాడుతూ వ్యవసాయానికి అనుసంధానం చేసి జీవిత భీమా,కూలీల భద్రత చర్యలు కెసిఆర్ చేపట్టారని అన్నారు. కెసిఆర్ ఆశీర్వదించి పంపిన ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి,సింగిల్ విండో ఛైర్మన్ జగన్నాథ నాయుడు,మాజీ సర్పంచ్ సత్యం పాల్గొన్నారు.

## పులివెందులలో జగన్ నామినేషన్

**-సిఎం తరపున మనోహర్ రెడ్డి దాఖలు**



తరంగాలు-కడప,

పులివెందులలో వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరపున నామినేషన్ దాఖలు అయ్యింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి పులివెందుల ఎన్నికల అధికారికి సోమవారం సీఎం జగన్ తరపున ఒక సెట్‌తో కూడిన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరపున ఇవాళ ఒక సెట్ నామినేషన్ వేశాం. ఈ నెల 25వ తేదీ ఆయనే స్వయంగా వచ్చి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. 25వ తేదీ ఇక్కడ బహిరంగ సభ ఉంటుంది. మధ్యాహ్నం తర్వాతే ఆయన నామినేషన్ వేస్తారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజలు సీఎం జగన్ వైపే మళ్లీ చూస్తున్నారు. రెండోసారి ఆయన్ని ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారు అని వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఉన్నారు. ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 2 వేల కిలోమీటర్లు యాత్ర పూర్తి చేసుకుంది. ఇప్పటివరకు 21 జిల్లాలో సాగింది. బస్సు యాత్ర ముగిసిన వెంటనే.. మరో సెట్‌తో సీఎం జగన్ స్వయంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ వేస్తారు. ఈ నెల 25వ తేదీన నామినేషన్ల దాఖలు చివరి తేదీ అని తెలిసిందే.

## ఆలయ విస్తరణకు శంకుస్థాపన



తరంగాలు-కుత్బుల్లాపూర్

131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ లో, శ్రీ కామాక్షి సమేత ఏకాంబ్రాణాత, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ మరియు సంక్షేమ సంఘం వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిదులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ,యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ గారు విచ్చేసి ఆలయ స్లాబ్ విస్తీర్ణకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కేఎం ప్రతాప్, మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం,ఈ యొక్క ఆలయం,తమ వంతు సహాయ సహకారాలతో నిర్మించబడిందన్నారు. మళ్లీ ఇప్పుడు ఆలయ అభివృద్ధి కొరకు, నిర్మించబోతున్న స్లాబుల విస్తీర్ణకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ్రాల మహేష్, ప్రధాన కార్యదర్శి ఖలీల్, ఉపాధ్యక్షులు నాగరాజ్,మధు, కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేష్. ఆలయ కమిటీ సభ్యులు సురేష్,రఘునాథ్ రెడ్డి, బాలరాజ్. ఆలయ స్థానాచార్యులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు. కాలనీవాసులు ఇంద్రసేనారెడ్డి, నారాయణరెడ్డి,నారాయణపిల్లే, దామోదర్ రెడ్డి,కెబిఆర్ ప్రసాద్, పాల్గొన్నారు






తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463






# 'టైగర్'తో నా కల నెరవేరింది ప్రియాంక చోప్రా

ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీం హాట్‌స్టార్‌లో 'టైగర్' అనే సరికొత్త డాక్యుమెంటరీ విడుదలైన విషయం తెలిసిందే. నేటి నుంచి ఈ డాక్యుమెంటరీ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అరువిచ్చింది మాజీ ప్రపంచ సుందరి బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా(%ూతీఅఃఝఅఝ జష్ప్రశీజూతీఝ%). అదవి నేపథ్యంగా సాగిన ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక తాజాగా స్పందించింది. ప్రకృతికి సంబంధించిన సినిమాలకు నేను పెద్ద అభిమానిని. ఇండియా నుంచి వస్తున్న టైగర్‌కు నా గొంతుతో ప్రేక్షకులకు దగ్గరవ్వడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. అంబ అనే పులి తన పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకునే ఇతివృత్తంతో సాగిన 'టైగర్' సినిమా ప్రస్థానం ఎనిమిదేండ్లకు పైగానే సాగింది. ఓ నటిగా ఆడియో విజువల్ మాధ్యమానికి అలవాటు పడ్డా. ఇప్పుడు కేవలం నా వాయిస్‌తోనే భావోద్వేగాలను పండించగలగాలి. తొలిసారి ఓ సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. నా వాయిస్‌ను జంతువులకు అందించాలనే కోరిక 'టైగర్'తో నెరవేరింది. ఈ చిత్రం అడవిని వీక్షకుల కండ్లముందు ఉంచుతుంది.' అంటూ చెప్పుకొచ్చింది.

# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.



సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రామ్‌చరణ్తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

## బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్



ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు. 'ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ', 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాల్లో నటించారు. సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో హీరోయిన్‌గా తొలుత తనకే అవకాశం వచ్చిందని.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ వదులుకున్నట్లు తెలిపారు.

# బ్యాకప్ ప్లాన్‌తో మ్యాజిక్ చేస్తున్న నాని..

## లిస్ట్ లోకి చేరిన మరొక డైరెక్టర్



సరిపోదా ఒక్క సినిమా అంటే.. సరిపోదు నాకంటున్నారు నాని. ఓ సినిమా సెట్స్‌పై ఉన్నపుడే కనీసం మూడు నాలుగు బ్యాకప్ ఉండాలంటున్నారు. దానికోసమే పర్ఫెక్ట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు న్యాచురల్ స్టార్. గతంలో తనతో పని చేసిన దర్శకులనే రెండోసారి లాక్ చేస్తున్నారు ఈ హీరో. తాజాగా మరో దర్శకుడు కూడా నాని లిస్టులో చేరిపోయారు. మరి ఎవరాయన..? బిజీ అనే పదానికి నిదర్శనంగా నిలుస్తున్నారు నాని. దసరా, హాయ్ నాన్న తర్వాత నాని జోరు మరింత పెరిగింది. గ్యాప్ అనేదే లేకుండా దూసుకుపోతున్నారు న్యాచురల్ స్టార్. ప్రస్తుతం వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం సినిమా చేస్తున్నారు నాని. ఆగస్ట్ 29న విడుదల కానుంది ఈ చిత్రం. అంటే సుందరానికి తర్వాత వివేక్‌తో నాని చేస్తున్న రెండో సినిమా ఇది. ఓ సినిమా చేస్తున్నపుడే.. అదే దర్శకుడితో రెండో సినిమాను కూడా ప్లాన్ చేస్తున్నారు నాని. గతంలో ఇంద్రగంటి మోహనకృష్ణ, శివ నిర్వాణ లాంటి దర్శకులతో అలాగే మరోసారి పని చేసారు నాని. ఇప్పుడు వివేక్ ఆత్రేయతోనూ కాంబో రిపీట్ అవుతుంది. ఇక దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెలతోనూ రెండో సినిమాను ప్రకటించారు న్యాచురల్ స్టార్. సరిపోదా శనివారం తర్వాత సుజీత్‌తో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేయనున్నారు నాని. దీని తర్వాత శ్రీకాంత్ ఓదెల లైన్‌లో ఉన్నారు ఆ వెంటనే బలగం వేణుతో ఎల్లమ్మ అనే సినిమా కన్ఫర్మ్ అయింది. ఈ మూడు సినిమాల తర్వాత జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో మరో సినిమాకు రెడీ అవుతున్నారు నాని. మొత్తానికి ఓ వైపు ఫ్రెష్.. మరోవైపు రిపీట్ కాంబోస్‌తో దూసుకుపోతున్నారు నాని.

# దేవరకొండ రికార్డ్ బ్రేక్ .?

## టిల్లుగాడు మామూలోడు కాదుగా..!



ఫిల్మ్ ఇండస్ట్రీలో రికార్డులు క్రియేట్ అవ్వడం బద్దలవ్వడం కామన్. చిరు, బాలయ్య లాంటి స్టార్ హీరోలు వాళ్ల రికార్డులు వాళ్లే క్రియేట్ చేసుకుని.. వాళ్లే బద్దలు కొట్టుకుంటారు కానీ.. ఆ కింద హీరోలు మాత్రం ఒకరి కొకరు ఈ రికార్డుల పరుగులో ఒక్కో సారి విజేతలుగా నిలుస్తుంటారు. అలా విజయ్ దేవర కొండ తన గీతాగోవిందం సినిమాతో.. ఓ రికార్డ్ క్రియేట్ చేశాడు. ఆ సినిమాతో 70 కోట్ల షేర్‌ను.. అందుకుని ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యాడు. ఇక ఇప్పుడు టిల్లు గాడు.. ఈ షేర్‌కు దగ్గర్లో ఉన్నాడు. ఇప్పటికే 125 కోట్ల గ్రాస్ వసూలు చేసిన టిల్లు గాడు.. షేర్ లోనూ.. 70 కోట్లకు దగ్గర్లో ఉన్నాడు. దీంతో దేవరకొండ రికార్డ్ బ్రేక్ అవుతుందనే టాక్ వస్తోంది .. ఫిల్మ్ నగర్లో!

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**